# ★ సుధామధురం ★

రచన: "పెనుమాక"

"క్షమించు మధు జీవితంలో తొందరపడి చేసిన నిర్ణయాలు ఒక్కసారి మార్చుకోవాల్సి వస్తుంది. ఇప్పుడా దృఢనిశ్చయం మార్చుకొన్నాను"

"ఎందుకు మార్చుకోవాలా?"

"మానవులం గనుక సమయానుకూలంగా నిర్ణయాలు మార్చుకొని ప్రవర్తించాల్సి వస్తుంది"

* * *

సుధ చిన్నతనంలోనే పోయింది వాళ్ళ అమ్మ. కమల కాలేజీలో లెక్చరరు అయ్యాక నాన్నగారు కూడ మరణించారు. ఆయింట్లో మిగిలిందల్లా ఆయిద్దరే: తల్లిలా పెంచింది, పెద్దదాన్ని చేసింది సుధకు చివరికు పెండ్లిచేయాలని సంకల్పించింది కమల. తనచిన్ననాటి స్నేహితుడు మధునే భర్తగా చేసి తనసర్వస్వం వారిద్దరికొఱకు త్యాగం చెయ్యాలని నిశ్చయించుకుంది కమల. మధు కమలనే మనసార ప్రేమించాడు. అదిపూర్తిగా తెలుసు కమలకు. కాని సుధకోసం సర్వస్వం త్యాగం చేయాలనుకొన్న కమలతనహృదయంలో మధుకు స్థానం ఉండగూడదని నిశ్చయించుకుంది.

"మధు చిన్ననాటి మనసిర్ణయం మార్చుకోవాలి. నేనొకనిర్ణయానికి వచ్చా! నీవు నిరాశచెందవద్దు పైగా విచారించను అని వాగ్దానంచేస్తేనే తప్ప చెప్పను ఆసంగతి" అంది కమల.

ఆమాటలు వినేటప్పటికల్లా నివ్వెరపొయ్యాడు మధు. బాల్యం, యవ్వనం ఫిల్మ్‌లాగుర్తొచ్చాయి మధుకు. 'సరే'నని వాగ్దానంచేశాడు మధు.

విచారంతో—ఆవేదనతో, మధునా సర్వస్వం నిన్నటిదాకా నువ్వు, యివాళనుంచి నాచెల్లి సుధకోసం సర్వస్వం త్యాగంచేస్తా. నామీదిప్రేమ సుధకందించు, స్వీకరిస్తుంది. యీక్షణంతో సుధ నీకర్ధాంగి, నీరాణి. సరేనని వాగ్దానంచెయ్యి. సుధను ఒప్పిస్తా" అంది కమల.

మధువిచారంతో కాస్సేపు ఆలోచించి కమల మీదిప్రేమ కొద్దిగా వాగ్దానంచేశాడు కాని కమల మీద ఆశాజ్యోతి హృదయాంతరాళాల్లో వెల్గుతూనేవుంది.

సుధను ఒప్పించింది. ఒక సుముహూర్తాన సుధామధుల కళ్యాణం జరిగింది. తండ్రిగారి ఆస్థినంతా సుధ పేరిట రిజిష్టరు చేయించింది కమల. ఆ భవనంలోనే ముగ్గురు వుంటున్నారు

అవి యవ్వనం శరీరంలోంచి అప్రయత్నంగా పొంచిపొంచి దోబూచులాడే రోజులు పట్టుమని పాతికేళ్లుపైగానాసై లేవు కమలకు బాల్యపు దినాలలో మధుతోపొందిన ఆనందం, రేకెత్తిన ఆశలు భావాలు నేలమట్టమయినాయి ఎందుకో తనకే తెలియదు ఆలా తానుజరిపానేమోనని ఆలోచనలు రావటం మొదలెట్టాయి కమలకు పైగా మధు దూరంగా నన్నాలేడు ఆపట్టణంలోనే వో కాలేజిలో లెక్చరర్‌గా వున్నాడు రోజూ చూస్తుంది సుధామధుల్ని దాదాపు రెండేడ్లు గడిచాయి. సుధ కడుపుపండింది. ముత్యంలాంటి పాపాయిపుట్టాడు

ఎందుకో అప్పటినుండి మళ్ళా మధుపై మమకారం బయలుదేరింది తానేగా అంతాజరిగించింది. మధుఏమన్నా కాదన్నాడా అని విచారించింది దుఃఖించింది కాని చెల్లి సుధజీవిత సుఖంలో తాను వందోవంతయినా అనుభవించటం లేదని గ్రహించింది స్త్రీఆయి పుట్టాక పురుషుని బాహువులలో మనసార ఆనందం అనుభవించకుండా తన అధర్మముపై మధువును పురుషున కందించి, అతనిలోని అమృతాన్ని గ్రోలకపోతే. అందులో మధుతో. తనజన్మ నిరర్థకమని భావించింది

భరింపరాని ఆవేదనతో 'సుధా!' అని పిలిచింది సోఫాలో కూర్చుని కమల సుధ వచ్చింది

కమల దగ్గరగా పిల్లవాణ్ణి ఎత్తుకొని కూర్చుంది కాని కమల పల్కులా పైగా విచారంతో మధు వంక చూస్తుంది

'ఏం. కమలా పిలిచి మాట్లాడవు. ఏం చెప్ప గూడదా?'

కమల నిట్టూర్పువిడుస్తూ. "సుధా మీ ఇద్దర్ని చూస్తే ఆనందంవేస్తుంది నిన్ను మనసార అడుగుతా నన్ను కొట్టనని వాగ్దానంచెయ్యి"

సుధ వాగ్దానంచేసింది.

కమల గద్గదస్వరంతో అటువైపు తిరిగి యీ నీరక్షీరన్యాయంలా నిర్మలమైన పవిత్రమైన మీ ఇద్దరి ప్రేమను గ్రహించా. పాలపొంగులాంటి నీ యౌవ్వనంలో జలకణం పడబోతుందిసుధా మధుజీవితంలో బాల్యంలో నేను యౌవ్వనంలో నీవు. నీకొరకై సర్వస్వత్యాగంచేసా అప్పుడు. అలా జీవితాంతం నిల్చలేకున్నాను. మధుహృదయంలో చెల్లి నాకుగూడ స్థానమిప్పించవా? సుధా ఏమంటావ్? పలుకవేం .

సుధ ప్రశాంతంగావిని కమల హృదయ భావాన్ని గ్రహించింది. (మనస్సులో అంగీకరిస్తే తప్పేముంది. నాకొరకై తాను సర్వం త్యాగం చేసినమాటవాస్తవమే. పాపం ఆనందించకుండానే అస్తమించాడు మాబావరఘు ) అక్కా నీకొరకై త్యాగంచేస్తా. మధుహృదయం ముందరనీది తదుపరినాది. మళ్ళీమధుకే అందించు. ఆయన సంతోషిస్తే నాకంతకంటే సంతోషం వేరే కలదా! మాపటికి మద్రాసునుంచి వస్తారు. యీ రాత్రే వారికి తెలియజేద్దాం.

అక్కచెల్లెండ్రిద్దరు ఒకరినొకరు కౌగలించుకొని వాండ్లస్వార్థత్యాగాలను అనేకసార్లు ప్రశంసించుకొన్నారు.

రాత్రి భోజనమయ్యాక మధు న్యూస్ పేపరు చదువుతు ఒక యీజీచైరులో పడుకొన్నాడు. అప్పుడు మధు పడకగదిలోనికిరాని కమల సుధతో కూడ రావటం చూచి మధు ఆశ్చర్యపోయాడు. కాని ఏదోపనిలేందే రాదని గ్రహించాడు,

చెరో కుర్చీలో కూర్చున్నారు. సుధను చూశాడు మధు. తరువాత కమల్ని చూశాడు కమల తలవంచుకొంది.

సుధ: అక్కా.

కమల, పల్కులా.

మధు కమలవైపుతిరిగి కమలా! అని పిచ్చాడు. ఏంపల్కులా పైగా అశ్రుధారలు కారుస్తుంది.

మధు: సుధా! ఏమిటి విషయం? కమలఅలా వుందేంఇవాళ. నీవేమయినా అన్నావా పొరపాటున.

సుధ, అదేంకాదు. కమలజీవితంలో ఒకటే కోర్కెవుంది మీతోచెప్తుంది అందరికీ సంతోషమైంది.

కమల: క్షమించు మధు. జీవితంలో తొందరపడి చేసిన నిర్ణయాలు ఒక్కొక్కసారి మార్చుకోవాల్సి వస్తుంది. ఇప్పుడా దృఢనిశ్చయం మార్చుకున్నాను.

మధు; ఎందుకు మార్చుకోవాలో అలా?

కమల, మానవులం గనుక సమయానుకూలంగా నిర్ణయాలు మార్చుకొని ప్రవర్తించాల్సి వస్తుంది (నిట్టూర్పువిడుస్తూ)మ..ధూ! మధూ!! నా ఆశాజ్యోతి ఎంతఆర్పినా ఆరలేదు సుధ వెలిగిస్తానంది. నీవు సమ్మతిస్తే నా ఆశాజ్యోతి వెల్గుతుంది.

మధు ఒక్కక్షణ మాలోచించి కమలా ఒక ప్రమిదలో రెండు ఒత్తులు జ్యోతుల్లా వెలగటంలె నాకు సందేహమెందుకు సుధకూడా సమ్మతిస్తే. అంటూకళ్లురెండు మూసుకున్నాడుమధూ. పాపం మళ్లా చిన్ననాటి సంఘటనలు గిర్రున తిరిగాయి. కళ్ళముందు హృదయాంతరాళాల్లో కొనవూపిరి లాగఆరిపోనిఆశాజ్యోతి కమలహృదయంలో వెలిగింది. సుధ తానుస్వార్థత్యాగంచేశానని పొంగిపోయింది

రెండుచేతులు పట్టుకొని సుధ తీసుకొచ్చింది మధుదగ్గరికి కమల్ని. వారిద్దరి హస్తాలు తన హృదయంమీదవుంచి పాపాయిసాక్షిగా అంటూ వూయలవైపుచూశాడు మధు. తథాస్తు అంటూ తన ఆనందాన్ని నవరత్నాల్లా తొమ్మిదిసార్లు టంగుటంగుమని మ్రోగింది గోడమీదిగడియారం.